# రాక్షస సంహారం

ఒక్కోసారి 'తను తప్పు చేసిందా' అనిపిస్తుంది శైలజకి. ఎంత మాత్రమూ కాదని అంతరాత్మ గొంతు చించుకుని మరీ చెబుతుంది.

అసలు పెళ్లంటే ఏవిటి?

కట్టుకున్న వాడికి లొంగి ఉండడమా? అన్ని విధాల సరండర్ కావడమా: వ్యక్తిత్వాన్ని చంపుకోవడమా? అప్పుడది జీవితం అవుతుందా? ఆ జీవితంలో జీవించడం



''అమ్మా! నాన్న కూడా వుంటే బావుండేది కదమ్మా...''

ప్రమిదల్లోకి నూనె వంచుతున్న శైలజ చప్పున వెనక్కి తిరిగి చూసింది. మతాబాలు కాలుస్తున్న హుషారుతో బాటు, శ్వేత కళ్లల్లో కాస్త దిగులు కూడా తొంగిచూస్తోంది.

''అవునమ్మా! లాస్ట్ ఇయర్ దీపావళికి నాన్న నేను చెల్లి ఎన్ని బాంబులు కాల్చామో. ఇప్పుడు కూడా నాన్న వుంటే బావుండేది...'' శరత్ మొహ ) లోనూ తండ్రిని మిస్ అవుతు న్న ఫీలింగ్.

శైలజ నూనె సీసా పక్కన పెట్టి, ల్లల దగ్గర కొచ్చింది. లోటు లేకుండా అన్నీ ఇ ురుస్తున్నా, పిల్లలు తండ్రి ప్రెజన్స్‌ని కోరుకుంటున్నారంటే... సంబంధం అంత గట్టిది కాబోలు!

''అదేవిటో ఫ్లవర్ పాట్స్ అన్నీ ిలాగే వున్నాయి...ముందు వి కాలుద్దామా?'' పిల్లల మూడ్‌ని డైవర్ట్ చేస్తూ అంద ెలజ.

''నేను చూడు. వరసగా పెట్టి న్నీ ఒకేసారి కాల్చేస్తాను...'' ్ేత హుషారుగా చిచ్చుబుడ్డి ప్యాకెట్ అందుకుంది.

శరత్ చిచ్చుబుడ్లనన్నింటినీ వ ుగా పెట్టాడు. అన్నా చెల్లెళ్లి ూ చెరోవైపు నుండీ వెలిగించడం మొదలుపెట్ట ు. బ్రహ్మాండమైన వెలుగు ి ్ఫోటనం చెంది నట్టు.. ఒక్కసారిగా అక్కడంతా వెల ుల సంరంభం మొదలైంది.

పిల్లలిద్దరూ సంతోషంతో కేరిం ు కొడుతున్నారు. శైలజ అ ాగే రెప్పవాల్చ కుండా చూస్తోంది. వెలుగుపూలు దీప్యమానంగా పైకి విరజిమ ుతున్నాయి. కటిక చీకటిని భరించాకే కదా వెలుగంటే ివిటో తెలిసేది. చీకటి రాత్రి తెల్లవారితేనే కదా, వెు గు వేకువ వచ్చేది. ఇది పిల్లలకి అర్థం అయే ా ఎలా చెప్పడం

శిశారద

ఉంటుందా?

శైలజ నిస్పత్తువగా గడప మీద కూర్చుంది.

నిజమే. పిల్లలకి అమ్మా, నాన్న ఇద్దరూ కావాలి. ఏ ఒక్కరు లేకపోయినా అది లోటే...కానీ ఎలా? కొన్ని కావాలనుకుంటే కొన్ని వదులుకోవా లేమో. అలాగే కొన్ని వదులుకుంటే జీవితంలో చాలా వెలితి ఏర్ప డుతుందేమో!

శైలజ ఓ సారి చుట్టూ చూసింది. దీపాల వెలుగులతో పరిసరాలు పట్టపగలులా వెలిగిపోతున్నాయి. చీకటంతా తన మనసులోనే గూడు కట్టుకున్నట్టుగా తోచింది.

"తప్పు చేశానా?" శైలజ తనని తాను ప్రశ్నించుకుంది.

"తప్పెలా అవుతుంది?" అంతరాత్మ బదులిచ్చింది.

"మొగుణ్ణే కొట్టిన నువ్వు ఆదర్శ కోడలివెలా అవుతావే... నీతో కాపురం చేసే కళ ఎక్కడుందే? నాకొడుకు ఖర్మ కొద్దీ నిన్ను కట్టుకున్నాడు..." అత్తగారి అక్షింతలు గుర్తొచ్చాయి.

కొడుకు ఏ నిర్వాకం చేస్తే కోడలు కొట్టిందో...కాస్త ఆలోచిస్తే ఆవిడ ఆ మాటలన గలుగుతుందా? కొడుక్కి ఒక ధర్మం...కోడలికి ఒక ధర్మం...బాగుంది. ఎంత చేసింది తను తన భర్తకి! ఎంత చేయూత నిచ్చింది...కష్టంలో ఎన్ని సార్లు ఆదు కుంది. నగలు, డబ్బుతో సహా తన సర్వస్వాన్ని ధారపోసింది. తన కష్టానికి కాస్తయినా విలువ, గుర్తింపు లేకపోగా...పైగా...శైలజకి దుఃఖమొచ్చింది. ఆవేశమొచ్చింది.

సంస్కారం, కాస్తంత ఆలోచన వుంటే... అతనలా మాట్లాడగలిగే వాడా? అసల లాంటి ముందు ఆలోచనే వుంటే చేస్తున్న ఉద్యోగం వదులుకునే వాడు కాదేమో!

"రేపటి నుండీ వెళ్లక్కర్లేదోయ్..." ఓ రోజు ఆఫీసు నుండీ ఇంటికొస్తునే అన్నాడు అతను.

"అదేవిటీ...?" ఆశ్చర్యంగా అడిగింది ఆమె.

"మానేసాను..." చాలా ఈజీగా చెప్పాడు.

"మా...నే...సా...రా?" శైలజ నివ్వెరపోయింది.

"అవును. మా బాస్‌తో మాటొచ్చి మానేసాను. అడ్డమైన మాటలు పడ్తూ వాడి కింద ఎందుకు పనిచేయాలి?"

"రేపటినుండీ ఇంటి ఓనరు, పాలవాడు, స్కూలు ఆటోవాడు...వీళ్లంతా కూడా అంటారు అడ్డమైన మాటలు డబ్బు కట్టకపోతే..."

"వాళ్లనేదాకా వూరికెనే కూర్చుంటానా...ఈ లోపల దేన్లో ఒకదాన్లో చేరనా?" అతను కోపంగా అన్నాడు.

శైలజ ఏం మాట్లాడలేదు.

"మానేసానని కోపం వచ్చిందా?" భార్య మొహంలోకి చూస్తూ అడిగాడు.

"కోపం కాదు. బాధ! భార్యా పిల్లలు ఉన్నప్పుడు ఏ పని చేసేటప్పుడైనా కాస్త ఆలోచించి చెయ్యాలి..."

"అంత ఆలోచన లేని వాడినని కదా నీ ఉద్దేశ్యం...?"

"అదేదో మీరే తెల్సుకోండి..." శైలజ అక్కడ నుండీ వెళ్లిపోతూ అంది.

రెండునెలలు గడిచాయి. ఇంట్లోని విలువైన వస్తువులకీ, నగలకీ కాళ్ళొచ్చి వెళ్లిపో యాయి. ఇంటద్దె బాకీ పడిపోయింది.

కన్నీళ్లు..ఆకలి కడుపులు...అన్నీ మౌనంగా భరించింది. చాకచక్యంగా పిల్లల అవసరాలను మాత్రం సమర్థించుకొచ్చింది.

"ఇంటి ఓనరు పొద్దున్నే వచ్చి రంకెలు వేసి వెళ్లాడు. పారిపో తామా...ఈనెల కాక పోతే వచ్చేనెల ఇవ్వమా?" వంటింట్లో పనిచేసుకుంటున్న శైలజ దగ్గరకొచ్చి అన్నాడ తను.

"ఏ నెల రెంటు ఆ నెలే ఇవ్వడం మర్యాదగా ఉంటుంది. రంకెలు వేసాడని అనుకోవడంలో అర్థం లేదు..."

"సర్లే..మాట్లాడితే మర్యాద చిట్టా విప్పుతావు. నగలు కూడా అయిపోయిన ట్టున్నాయి. ఇప్పుడెలా..."

శైలజ చేస్తున్న పని ఆపింది. మౌనంగా మెడలోంచి నల్లపూసల గొలుసు తీసి అతని చేతికిచ్చింది.

"ఇది అమ్మితే కనీసం పదివేలు వస్తాయి కదూ?"

"........."

"మాట్లాడవేం?" విసుగ్గా అడిగాడు.

"మాట్లాడేందుకు ఏవుంది? ఈ డబ్బయిపోయే లోపు...ఏదో ఒకటి చూసుకో పోతే, మెడలో మిగిలిన ఈ గొలుసూ పోయి పసుపుతాడు వేసుకోవాల్సి వస్తుంది..." అంటూనే ఆమె అక్కడనుండీ లేచి వెళ్లిపోయింది.

★★★

"నాకు జాబ్ వచ్చింది. రేపే జాయిన్ అవ్వాలి..." ఆ రాత్రి మంచం మీద నడుం వాలుస్తూ అంది శైలజ.

"జాబా...? నీకా...? ఎక్కడా...?" అడగాడు ఆశ్చర్యంగా.

చెప్పింది శైలజ.

"అంత మంచి కంపెనీలో ఎలా వచ్చింది?"

"డిగ్రీలో నా క్లాస్‌మేట్ 'సూరజ్' అని చెప్పానే...వాళ్లదే ఆ కంపెనీ..."

"అలాగా...కానీ ఇంట్లో పనీ, ఉద్యోగం అంటే కష్టం కదూ?" కాస్త అయి ష్టంగా అన్నాడతను.

"కష్టం అనుకుంటే ఇల్లు గడిచేదెలా?" అంటూనే పక్కకి తిరిగి కళ్లు మూసు కుంది.

★★★

ఇల్లు-ఆఫీసు, ఆఫీసు-ఇల్లు...గానుగెద్దు జీవితం మొదలైంది. పిల్లల అవస రాలు లోటు లేకుండా తీర్చడం, ఇల్లు చక్కదిద్దుకోవడం...బాధ్యత అంతా తన భుజా ల మీద కెత్తుకుంది. భర్త బాధ్యతా రాహిత్యానికి బాగా అలవాటు పడిపోయింది.

"మీ ఫ్రెండ్ నాక్కూడా జాబ్ ఇస్తాడేమో అడుగు..." వున్నట్టుండి ఓ రోజు భార్యనడిగాడు అతను.

"మీరు చెయ్యాలే కానీ, చిన్నదో పెద్దదో ఏదో ఓ ఉద్యోగం దొరక్కపోదు.." అప్పుడే ఇంటికొచ్చిన శైలజ హడావుడిగా వంట ప్రయత్నంలో పడింది.

"అయితే రేపే అడుగు..."

"మంచిది..." కూరలు తరుగుతూ అతనివైపు చూడకుండానే జవాబిచ్చింది.

నెల తిరక్కుండానే అతనికి ఉద్యోగం వచ్చింది. శైలజ కాస్త స్థిమిత పడింది.

నాలుగురోజులు గడిచీ గడవగానే రాత్రి భోజనాలు దగ్గర సడెన్‌గా అడిగాడు "మీ ఫ్రెండు వాళ్లు బాగా వున్న వాళ్లే కదూ...?"

అతని వైపోసారి విచిత్రంగా చూసి, అవునన్నట్టు తలూపింది.


"అహ... ఏం లేదు. ఇన్నాళ్ళూ నాకు జాబ్ లేదు కదా...నా ఖర్చులకి బైట అప్పులు చేశాను. మీ ఫ్రెండుని అడుగు. ఇస్తాడేమో.. మెల్లగా తీర్చేద్దాం. లేకపోతే నా జీతమంతా అప్పులు జమ చేయడానికే సరిపోతుంది."

"బావుండదేమో...అడిగి చూస్తాలే..." అయిష్టంగా అంది శైలజ. ఆ తర్వాత కూడా అతనా ప్రసక్తి నాలుగైదుసార్లు తేవడంతో, శైలజ అతడడిగిన పాతికవేలూ తెచ్చి చ్చింది. అప్పులు తీరాయి. ఇప్పుడు అతని చేతిలో ఉద్యోగం వుంది. నెల తిరిగేటప్పటి టికి వచ్చిపడే జీతం. ఆర్థిక ఇబ్బందులు తీరిపోయాయి. ఆకలి కడుపులు, మంచి నీళ్లు తాగి కడుపులు నింపుకోవడాలూ లేవు. ఇంటి ఓనరు, పాలవాడి అరుపులు లేవు. ఇంట్లో ప్రశాంత పరిస్థితులు నెలకొ న్నాయి.

కానీ అతని మనస్సులో వికారం తలె త్తింది. అది తన వికృతరూపం చాటేం దుకు సమాయత్తమైంది.

దీపావళి పండక్కి పిల్లలకీ, అతనికీ కొత్తబట్టలు తెచ్చింది. అంత మంచిబ ట్టలు చూసుకున్న పిల్లలు మురిసిపో యారు.

"నాన్నా! అమ్మ చూడు నాకెంత మంచి ఫ్రాక్ తెచ్చిందో!" శ్వేత సంబర



పడుస్తూ ఫ్రాక్‌ని తండ్రికి చూపించింది.

''తెస్తుందమ్మా...మీ అమ్మ ఎంత ఖరీదైన ఫ్రాకులైనా తెస్తుంది. ఖరీదైన ఫ్రెండు న్నాడు కదా...''

శైలజ చురుగ్గా అతని వైపుచూసింది.

''ఇవి అడుక్కున్నో, అప్పు చేసో తేలేదు. నా జీతంతో కొనుక్కొచ్చాను'' వాడిగా ఉన్న ఆమె మాటలకి అతను అప్పటికి నోరు మూసుకున్నాడు.

శైలజ మనసు మాత్రం వికలమైపోయింది. అక్కడితో అతను నోరు మూసినా, తర్వాత బ్రహ్మ ప్రళయం తేనున్నాడని... ఆ క్షణంలో ఆమె ఊహించలేదు.

ఒకలాంటి యాంత్రిక జీవితానికి ఆమె అలవాటు పడిపోయింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలు తప్ప, ఆమెకు రెండో ధ్యాసలేదు. కష్టాన్ని కష్టం అనుకుంటే బ్రతకడమే కష్టం అనుకునే తత్వం ఆమెది. అలాంటి ఆమె సహనానికీ, ఓర్పుకి అగ్నిపరీక్ష లాంటి రోజు రానే వచ్చింది.

వంటింట్లో పని ముగించుకుని, బెడ్రూమ్‌లోకి వెళ్లబోతూ హాల్లోకి తొంగిచూసింది శైలజ. పిల్లలు ఇంకా చదువుకుంటూనే వున్నారు. రోజూలా వెళ్లి వాళ్ల పక్కన కూర్చునే ఓపిక లేక, మంచం మీద వాలింది. కిక్కిరిసిన బస్సుల్లో పడి ఇంటికొచ్చేసరికి అలసట, కాళ్ళనొప్పులు. అయినా ఇంట్లో పని తప్పదు. శైలజ నిట్టూరుస్తూ కళ్లు మూసుకుంది.

''అవునూ...మీ ఫ్రెండు నీకు ఇంత హెల్ప్ ఎందుకు చేస్తున్నాడు? అతనిది అంత విశాల హృదయమా? లేక జాలి గుండా?''

శైలజ అదిరిపడి కళ్లు తెరిచింది.

''లోకంలో ఎంతమంది డబ్బులేక ఇబ్బందులు పడుతున్నారు. వాడు నీకే ఎందుకు సహాయం చేస్తున్నాడు?''

శైలజ అతని వైపు తీక్షణంగా చూసింది.

''ఏ హెల్ప్ అడిగితే అది. నువ్వు అడిగింది. ఏదైనా కాదన్నాడా? అన్నీ చేస్తు న్నాడు. ఏవిటో కథ...''

వేసవి మిట్టమధ్యాహ్నపు సూర్యుడు ఆమె కళ్ళల్లోనే కొలువు తీరినంత వాడిగా, వేడిగా వున్నాయి ఆమె చూపులు. గుండెల్లో రగులుతున్న అగ్నిపర్వతం ఏ క్షణంలో నైనా పేలడానికి సిద్ధంగా ఉంది.

''ఏంటా లుక్కు? ఇదంతా చూస్తుంటే చదువుకునే రోజుల్నించి మీ మధ్య ఖచ్చితంగా ఏదో వ్యవహారం నడిచే ఉంటుంది. ఇప్పుడు మళ్లీ భలే మంచి ఛాన్సు దొరికింది కదూ...అందుకే...''

శైలజ అపరకాళిలా లేచింది. ఆమె పిడుగువేయి మెరుపు కన్నా వేగంగా గాల్లోకి లేచి అతని చెంప ఛెళ్లుమనిపించింది. ఆ క్షణంలో అతనికామె ఆదిశక్తిలా, పరాశక్తిలా, మహిషాసురమర్దనిలా కనిపించింది. ఆ భద్రకాళికావతారం అతన్ని నిలువెల్లా వణికించింది. మాటలు మరచిపోయినట్టు అచేతనంగా నిలబడిపోయాడు.

''అప్రాచ్యుడా! అది నోరేనా? కంటి రెప్పలా చూసుకోవాల్సిన కట్టుకున్న భార్యని అంత ఛండాలపు మాటలు అనడానికి నీకు నోరెలా వచ్చిందిరా? ఈ ప్రశ్నలు ఇప్పుడు కాదు నువ్వు నన్ను అడగాల్సింది. నీకు ఉద్యోగం వచ్చిన రోజున, నువ్వు నీ అప్పులు తీర్చుకున్న రోజున అడిగివుండాల్సింది. నీ అవసరాలన్నీ తీరాక, ఇప్పుడు తీరిగ్గా నీకు అనుమానమొచ్చిందా? నీమడా? భార్యాపిల్లల అవసరాలని తీర్చలేని నీకు, ఇవన్నీ అడిగే హక్కు ఎంత మాత్రమూ లేదు. 'నీ పీన అనుమానం ఉంది. అగ్నిప్రవేశం చెయ్' అనడానికి ఇది త్రేతాయుగం కాదు. అగ్నిలో దూకడానికి నేను సీతనీ కాదు. నా స్వచ్ఛతని నీ ముందు నిరూపించవాల్సిన అవసరమూ నాకు లేదు. నిప్పుల్లో దూకకపోయినా నేను అగ్నిపునీతనే! మస కేసిన నీ చూపుకీ, అంధత్వం ఆవరించిన నీ మనసుకీ, భార్య పవిత్రత ఎలా కనబడుతుంది? కాస్త ఆలోచన, వివేకమూ వుంటే ఇలా మాట్లాడి నా మనసుని తూట్లు పొడుస్తావురా నువ్వు? నేనే ఆ రూటులో వెళ్లదలచుకుంటే, ఒంటిమీద నగలు అమ్ముకోవాల్సిన అవసరం లేదు. హడావుడిగా గడియారంతో పాటు పరుగెడుతూ బస్సుల్లో పడి ఉద్యోగానికి వెళ్ళాల్సిన అవసరమూ లేదు. పనిమనిషిని కూడా పెట్టుకోకుండా అంట్లు తోముకోవాల్సిన అవసరం అంతకంటే లేదు.

ఇలాంటి నికృష్టపు ఆలోచనలు వున్న నీతో కలసివుండడం నా వల్లకాదు. నీ మనసులోని అనుమానపురాక్షసుణ్ని చంపేసి, మనిషిగా మారిన రోజు నా దగ్గరికి రా. లేదంటే, నీముఖం నేను జన్మలో చూడను...''

ఆమె ఆక్షణంలో ఆనకట్టలు తెంచుకుని పొరుతున్న మహాప్రవాహమే అయింది. మిన్నూ మన్నూ ఏకం చేసే జలప్రళయమే అయింది. నడిసంద్రంలో ఆకాశాన్నంటిన ఉప్పెనే అయింది. నిలువెల్లా జ్వలించే అగ్నిజ్వాలే అయింది!


ఆవేశమో, ఆవేదనో, అవమానమో, అల్లకల్లోలమో...ఏదీ తెలియని ఆ స్థితిలో ...రాత్రి పదిగంటల వేళప్పుడు, పిల్లల్ని తీసుకుని ఇంట్లోంచి బైటకొచ్చింది.

పుట్టింటివాళ్లు, అత్తింటి వాళ్లు, సోకాల్డ్ స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ తననే విమర్శించారు. బంగారం లాంటి కాపురం కూలదోసుకోవద్దని సల హాలిచ్చారు. నీతులమీద నీతులు చెప్పారు. వినకపోతే తల పొగరన్నారు. తను మాత్రం చలించలేదు. ధైర్యంగా, ఒంటరిగా అడుగు ముందుకేసింది. తప్పంతా అతనిదైతే, అంతా కలిసి తనకే నీతులు చెప్పడం, సర్దుకుపొమ్మనడం.. 'ఏవిటో విప రీతం' అని ఎన్ని ఒంటరి రాత్రులు తను మథనపడలేదు! అయినా వీళ్లంతా కలసి తననే వేలెత్తి చూపడం...

''తను తప్పు చేసిందా?''

''నో...నెవ్వర్..తను చేసింది తప్పు కాదు. ఒక మనిషిలోని రాక్షసుణ్ని చంపే ప్రయత్నం చేసింది. అది తప్పా?''

''శాస్త్రాలు, పురాణాలు, ఈ సంఘం, సమాజం, ఈ పెద్ద మనుషులు అంతా కలసి ఒక సీతని, ఒక సావిత్రిని, ఒక అనసూయని ఆదర్శంగా తీసుకొమ్మని ఆడవాళ్లకి నూరిపోస్తారే తప్ప, ఒక సత్యభామని ఆదర్శంగా తీసుకోమని ఎందుకు చెప్పరు? సత్యభామ అనగానే 'అలకలకీ, అలంకారాలకీ, అతిశయాలకీ' ప్రతీకగా వర్ణిస్తారే తప్ప, నరకాసురుణ్ణి చంపిన ధీశాలిగా గుర్తుకు తెచ్చుకునే దెందరూ? ఇప్పుడు తను చేసింది అదే! అతనిలోని అనుమానపు రాక్షసుణ్ణి చంపకపోతే అతనింకా విజృంభించి అరాచకం సృష్టించడూ? ఎప్పుడో ఓ రోజు అతన్లోని రాక్షసుడు ఛస్తాడు. రాక్షససంహారం తర్వాత దానవత్వం అదృశ్యమై, మానవత్వమో, దైవత్వమో ఉదయించక ఏం చేస్తుంది? నరకాసురుడు పోతేనే కదా దీపావళిని అంతా ఆనందంగా జరుపుకుంటున్నారు. తనూ అంతే! అతన్లోని రాక్షసుడు చావగానే తన జీవితంలోకి దీపావళి అడుగుపెడుతుంది. అతనెప్పుడో మనిషిగా మారి తన దగ్గరకు వస్తాడు. చెంపదెబ్బ అనే అస్త్రం అతన్లోని మనిషిని తప్పక మేల్కొలుపుతుంది.''




''అమ్మా క్రాకర్స్ అన్నీ అయిపోయాయి. మొత్తం కాల్చేసాం...'' పిల్లలిద్దరూ వచ్చి శైలజ ఒళ్లో వాలారు.

ఆమె నవ్వుతూ వాళ్ళ వైపు చూసింది. ''పదండి స్నానాలు చేసి అన్నాలు తిందురు గానీ..'' శైలజ లేస్తూ అంది.

''కాలం ఒడిలో కూర్చుని రేపటి వేకువకై వీక్షించే కళ్లల్లో వేయి దీపాలు తప్పక వెలుగుతాయి...'' శైలజ పిల్లలి ద్దర్నీ పొదవిపట్టుకుని లోపలికి అడుగువేసింది.

★